మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం । 30 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 7

## ముందస్తు ప్రణాళిక మేరకే విధులు నిర్వహిస్తాంః ఎస్పీ



**సూర్యాపేట సెప్టెంబర్ 29 మనం ప్రతినిధిః** ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ముందస్తు ప్రణాళిక మేరకే తాము విధులు నిర్వహిస్తామని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం త్వరలో జరుగబోయే ఎన్నికలకు సంబంధించి అన్ని జిల్లాల పోలీసు అధికారులతో డీజీపి అంజనీ కూమార్ విడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... రెండు రాష్ట్రాల సరిహద్దులలో పోలీస్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఎక్సైజ్, జిఎస్‌టి, ఫారెస్టు అధికారుల సమన్వయంతో చెక్ ఫోస్టులను ఏర్పాటు చేస్తామని, గత ఎన్నికల సమయంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పని చేస్తామని, గతంలో నగదు, ఆయుధాలు, బైండోవర్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాలలో తీసుకోవాల్సిన చర్యలను పటిష్టం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, కమ్యూనికేషన్ ఎస్సై రాంబాబు, సిబ్బంది సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# నాడు బీటలు.... నేడు పచ్చని పోలాలు

- గోదావరి జలాలతో అత్యధికంగా పెరిగిన సాగు వీస్తీర్ణం
- వరి పంట దిగుబడిలో రాష్ట్రంలోనే జిల్లా నెం.1
- 50 ఏండ్ల ప్రతి పక్షాల పాలనలో అన్ని వర్గాల ప్రజల గోస
- హత్యారాజకీయాలతో అట్టుడికిన నేల 9 ఏళ్లలో అభివృద్ధితో పరుగులు
- హస్తం పార్టీ టికెట్ దక్కాలంటే రూ. 15 కోట్లు ఇవ్వాల్సిందే
- కేసిఆర్ ప్రకటించే మానిఫెస్టోలో పార్టీలకు కళ్లు బైర్లుకమ్ముతాయి
- తుంగతుర్తి ఆశీర్వదా సభలో వైద్యారోగ్య మంత్రి తన్నీరు హరీష్‌రావు



**తిరుమలగిరి/తుంగతుర్తి సెప్టెంబర్ 29 మనం న్యూస్ః**

నాడు బీటలువాలిన నేలలతో దర్శనమిచ్చే తుంగతుర్తి నియోజకవర్గం నేడు పచ్చని పంటపోలాలతో కనపడటం సంతోషంగా ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి త్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని రూ. 55 కోట్ల వ్యయంతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆశీర్వదా సభలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అధికారం కర్ణాటకలో చేపట్టి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని తెలిపారు. తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి జలాలు అందించి నిరంతర విద్యుత్ సరఫరాతో వరిసాగు ఇతర పంటలను పండించి ఈ ప్రాంత అన్నదాతలు ంతో సంతోషంగా ఉన్నారని, దీనికి కారణమైన ముఖ్యమంత్రి కేసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి అవడం నల్లేరుమీద నడకేనని ఆశభావం వ్యక్తం చేశారు. ఎందుకంటే రైతులు, బడుగుబఌహీన వర్గాలు యువత బిఆర్ఎస్ వైపు చూస్తుందని, దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రమని, అదే తరహాలో అభివృద్ధితో దూసుకుపోతున్న తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కోన్నారు. చత్తిస్ఘడ్ నుండి వ్యవసాయకూలీలుగా ఇక్కడ నాట్లు వేసి పోతున్నారని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పోలీసుల బుట్ల చప్పుళ్లతో ఉండేవని, ఇప్పుడు పచ్చని పోలాలతో ప్రతి రైతు ఇంట్లో ధాన్య రాసులతో కళకళలాడుతుందని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దేశంలోనే అత్యధిక పంట పండించే రాష్ట్రంగా తెలంగాణ కీర్తిగడించిందని, అందులో అగ్రగామి ఉమ్మడి నల్లగొండ జిల్లానేనని గుర్తు చేశారు. చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన కేసిఆర్ అన్నిరంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. రూ. 55 కోట్లతో ఆసుపత్రిని రానున్న 9 నెలలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడకు 30 నుండి 40 మంది డాక్టర్లు అందుబాటులోకి వస్తారని, దీంతోపాటు ఇదే నియోజకవర్గంలోని మోత్కూర్‌కు కూడా 30 పడకల ఆసుపత్రిని మంజురు చేస్తామని హామి ఇచ్చారు. సంక్షేమ పథకాలు తీసుకున్న ప్రజలంతా కేసిఆర్‌నే గెలించడానికి నిర్ణయం తీసుకున్నారని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ నుండి టికెట్ పొందాలంటే రూ. 15 కోట్లకు బేరాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసిఆర్ ఈ ఎన్నికల్లో ప్రకటించబోయే మానిఫెస్టోని చూసి ప్రతి పక్ష పార్టీలకు కళ్లు బైర్లు కమ్ముతాయని తెలిపారు. 3వేల గిరిజన తండాలను పంచాయితీలుగా చేసిన ఘనత చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని, దీంతోపాటుగా దళితులకు కొండంత అండ చేతి వృత్తి దారులకు ఆర్థిక సాయం అందిస్తు నాయి బ్రాహ్మణ సోదరులకు ఉచిత కరెంట్ అందిస్తున్నమని చెప్పారు. సిద్ది పేట నియోజకవర్గంతో సమానంగా తుంగతుర్తిని అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ పోటి పడుతున్నారని ప్రజలకు తెలిపారు. గత ఎన్నికల్లో ఇంటింటికి నల్లా నీరు ఇవ్వకపోతే ఓట్లు అడగనని చెప్పిన కేసిఆర్ నీళ్లను అందించి చూపించారని తెలంగాణకు గ్యారెంటీ అయిన వారెంటీ అయిన ముఖ్యమంత్రి కేసిఆరే అని అన్నారు. తుంగతుర్తి ...

2లో...

## సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ సంఘం స్వర్ణ యుగంగా నడుస్తున్నది

### - మంత్రి తన్నీరు హరీష్ రావు



**భువనగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ రంగం స్వర్ణ యుగంగా నడుస్తున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం నాడు ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డితో కలిసి రామన్నపేట మండల కేంద్రంలో 5 కోట్ల 50 లక్షలతో 50 పడకల ఆసుపత్రి భవనానికి, చెన్నకేశవ ఆలయ పనులకు శంకుస్థాపన, సబ్ ట్రెజరీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి టి.హరీశ్ రావు మాట్లాడుతూ కోతలు లేకుండా 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ముఖ్య కారకులని అన్నారు. ముఖ్యమంత్రి ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చి తాగునీటి కష్టాలు తీర్చారని, ఏ అక్క కూడా బిందెలతో రోడ్డు మీదికి రాకుండా ఎండాకాలంలో కూడా మంచినీళ్లు అందిస్తున్నారని తెలిపారు. ఆనాడు...

2లో...

## గిరిజనుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి..!

- తండాలను జీపీలుగా మార్చిన్రు..! గిరిజన గురుకుల ఏర్పాటు
- దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలో రూ. 21.57 కోట్లతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భాస్కర్ రావుతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ శంకుస్థాపన



**మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన జనాభ ప్రాతిపదికన తండాలను జీపీలుగా మార్చటంతో పాటు గిరిజనుల అభివృద్ధికి వారు నివాసం ఉండే ప్రాంతాల్లో బీటీ రోడ్లు, ఇతర నిర్మాణ పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను శాంక్షన్ చేస్తూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని రాష్ట్ర మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం అడవిదేవులపల్లి మండల పరిధిలోని గాంధీనగర్ టూ కల్లేపల్లి, ఉల్సాయిపాలెం నుంచి బంగారికుంట తండా, తండా, గాంధీనగర్ నుంచి తాటిచెట్టు తండా, బంగారి గడ్డ తండా నుంచి ఉల్సాయిపాలెం, బంగారికుంట తండా నుంచి చింతచెట్టు తండా వరకు 21.57 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు దామరచర్ల మండల కేంద్రంలో చేపట్టనున్న గిరిజన గురుకుల బాలుర భవన నిర్మాణం, బంగారికుంట తండాలో జీపీ బిల్డింగ్ పనులకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి శంకుస్థాపన చేసింద్రు. అనంతరం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జనసభలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 91 గిరిజన గురుకులాలు ఉంటే మరో 98 ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. గిరిజన గురుకులంలో సీటు వచ్చిందంటే ప్రయోజకులుగా మారుతారన్న భరోసా సీఎం కేసీఆర్ కల్పించారన్నారు. విదేశీ విద్యకు రూ. 9 వేల కోట్లను ఖర్చు చేసినట్లు చెప్పారు. అంగన్ వాడీలకు రూ.13 వేల వేతనం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ నేపథ్యంలో అంగన్ వాడీలు చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించకుండా వామపక్షాల మద్దతుతో సమ్మె చేయటం సరైంది కాదన్నారు. సమ్మె విరమించి చర్చలకు రావాలని సూచించారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి గిరిజన సంక్షేమ శాఖ నుంచి రూ. 76 కోట్లు శాంక్షనైనట్లు తెలిపారు. గిరిజనులు, ఇతర అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాల...

2లో...

# సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ సంఘం స్వర్ణ యుగంగా నడుస్తున్నది

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న 24 లక్షల పెన్షన్లను ఈనాడు 44 లక్షలకు పెంచి 2 వేల రూపాయల పెన్షన్ కల్పించారని, తద్వారా వృద్ధులకు ధైర్యం వచ్చిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ వృద్ధులు, వితంతువులు దివ్యాంగుల ఆత్మగౌరవం పెంచారని, ఆడబిడ్డ ఉన్న తల్లికి కొండంత అండగా కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకాన్ని అందించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు 12 లక్షల 4 వేల పెళ్లిలకు ప్రతి పెళ్లికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని అందించడం జరిగిందని, అంతే కాకుండా కెసిఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్ తో మహిళల ఆరోగ్యానికి, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడిందని, రూపాయికి 80 పైసలు సర్కారీ దవాఖానాలలో ప్రసవాలు పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులు నాణ్యమైన ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నాయని, ఈరోజు రామన్నపేట మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రికి మరో 10 కోట్లు మంజూరు చేస్తూ మొత్తం 15 కోట్లతో ఆధునిక పరికరాలు, ఏర్పాట్లతో ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని అన్నారు. అలాగే నకిరేకల్ లో 35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి కడుతున్నామని, నల్లగొండ, సూర్యాపేటలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, బిపి, షుగర్, ఎన్.సి.డి. కిట్లు, ఎ.ఎం.సి. చెకప్ లు నిరంతరం జరుగుతున్నాయని, గతంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అనే పరిస్థితి మారి సర్కారు దవాఖానాకు మాత్రమే పోదాంపా బిడ్డో అనే పరిస్థితి వచ్చిందని, అధునాతనమైన వసతులు, వైద్య ఏర్పాట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు పెరిగాయని అన్నారు. గతంలో ఉత్త కరెంటు ఉండేదని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయేవని, పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి నిత్యం కోతలు ఉండేవని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్నాక ఆ పరిస్థితిని దాటి నేడు ముఖ్యమంత్రి దార్శనికతతో గత 10ఏళ్లుగా నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతున్నదని అన్నారు. సంవత్సరానికి రెండుసార్లు ఎకరానికి 5 వేల పెట్టుబడి సహాయం అందిస్తూ, ఉచిత కరెంటు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్లు, ఇంటింటికి మంచినీరు, నాణ్యమైన వైద్య సేవలు, రోడ్లు డ్రైనేజీలు బాగు చేసుకుంటున్నామని అన్నారు. కుల వృత్తులను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని, తన ప్రాణాలనే పణంగా పెట్టి కెసిఆర్ తెలంగాణ తెచ్చారని, లేకపోతే అభివృద్ధి జరిగేది కాదని, తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని ఆకాశమంత ఎత్తు నిలిపారని అన్నారు. మైనార్టీ వర్గాలకు ఎన్నో అవకాశాలు కల్పించారని, ఇంగ్లీష్ మీడియంతో రెసిడెన్షియల్ స్కూళ్ళు, షాదీ ముబారక్ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రామన్నపేట చెరువు పూడికతీతకు 2 కోట్లు, అలాగే కాలువల నిర్మాణానికి మరో 2 కోట్లు మొత్తం నాలుగు కోట్లు ముఖ్యమంత్రి దృష్టికి తచ్చి మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజలకు నిరంతరం మంచి చేయాలనే వ్యక్తి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అని అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ పనిచేసే శాసనసభ్యులు ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుంది అనేదానికి సాక్ష్యం శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అని అన్నారు. 60 సంవత్సరాలు వెనుకబడిన ఈ నియోజకవర్గం ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన తర్వాతనే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలో 5 కోట్ల 50 లక్షలతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, అలాగే చెన్నకేశవ ఆలయ నిర్మాణ పనులకు 2 కోట్ల 50 లక్షలు ముఖ్యమంత్రి మంజూరు చేశారని, అలాగే మండల కేంద్రంలో రోడ్లు వెడల్పు పనులను 10 కోట్లతో చేపట్టడం జరిగిందని, అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ కార్యక్రమాలు ముఖ్య మంత్రి నాయకత్వంలో వేగంగా జరుపుకుంటున్నామని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నకిరేకల్ నియోజకవర్గంలో 25 హెల్త్ సబ్ సెంటర్లు మంజూరు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కోట్ల నిధులు ఇచ్చి సంక్షేమ రంగాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రామన్నపేట చెరువు పూడికతీత పనులకు నిధులు అందించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావు మరో 10 కోట్ల రూపాయలను మంజూరు చేస్తునట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమిటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య అధ్యక్షులు దూదిమెట్ల బాలరాజు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఎం.పి.పి.లు, జడ్.పి.టిసి.లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపోందించాలి

## ...జాబితాకు సంబంధించిన రికార్డులను అన్ని పరిశీలించాలి ... సమావేశంలో పరిశీలకురాలు నిర్మల

**సూర్యాపేట సెప్టెంబర్ 29 మనం ప్రతినిధి:** జిల్లాలో వచ్చే సారత్రిక ఎన్నికల నిర్వాహణకు ఓటర్ జాబిత కీలమని ఓటర్ జాబితా పరిశీలకురాలు కె నిర్మల సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విడియో కాన్ఫిరెన్స్‌లో ఈఆర్ఓ, ఎఈ ఆర్ఓలతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ...... జిల్లాలో ఓటర్ నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పుల ధరఖాస్తులపై నాలుగు నియోజకవర్గాలలోని మండలాల వారిగా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్‌తో కలిసి పరిశీలించారు. ఓటర్ జాబిత రూపకల్పన ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా పకడ్బందీగా రుపోందించాలని తెలిపారు. మృతి చెందిన వారి ధర శాస్తులకు సంబంధించి పిర్యాధులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, అన్ని రికార్డులను జాబితాకు సంబంధించి తప్పక నిర్వహించాలని, అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఓటు హక్కును కల్పించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ మాట్లాడుతూ...... ఫామ్ 6, 7, 8 ధరఖాస్తులకు సంబంధించిన మిగిలిఉన్న ధరఖాస్తులను వెంటనే పరిష్కంచనున్నట్లు పేర్కోన్నారు. ఫామ్ 6 ద్వారా 36247 ధరఖాస్తులు అందాయని, ఇందులో 33882 పరిశీలించామని, మిగిలిన వాటిని పరిశీలించి ఆమోదించనున్నట్లు పేర్కోన్నారు. ఫామ్ 7 ద్వారా 22774 ధరఖాస్తులు అందగా, వీటిలో 13032 ధరఖాస్తులను ఆమోదించామని, మిగిలిన వాటిని పరిశీలించనున్నట్లు తెలిపారు. ఫామ్ 8లో 15842 మంది ధరఖాస్తు చేసుకోగా, 13698 ధరఖాస్తులను ఆమోధించడం



జరిగిందని వివరించారు. వీరితో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సిహెచ్ ప్రియాంక, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, ఎమ్మార్ఓ శ్యామ్ సుందర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

**అక్టోబర్ 2 న మంత్రి కేటిఆర్ రాక**

అక్టోబర్ 2వ తేదిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి రాష్ట్ర పురపాలక శాక మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పలు ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా అన్ని పనులను సిద్ధం చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మురికి నీటి శుద్ధి కేంద్రం, దురాజ్‌పల్లిలోని ఐటి హబ్, వీటితో పాటు పలు అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పట్టణంలో దాదాపు రూ. 517 కోట్లతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటిఆర్ శ్రీకారం చుడతారని, సంబంధిత అధికారులు ప్రారంభోత్సవాలలో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. అలాగే నిరంతరం చేపట్టే పనుల పర్యవేక్షణను చేపట్టాలని, వార్డుల వారిగా శానిటరి సిబ్బంది పారిశుద్ధ పనులను నిరంతరం కొనాసాగించాలని పేర్కోన్నారు.

**మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవం**

పట్టణంలోని దురాజ్‌పల్లిలో నిర్మించిన రూ. 2.50 కోట్లతో నిర్మిస్తున్న బ్రాహ్మణసదనం భవనాన్ని రాష్ట్ర దేవాదయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ఆదివారం అక్టోబర్ 1వ తేదిన ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు.

# నాడు బీటలు.... నేడు పచ్చని పోలాలు

(మొదటిపేజీ తరువాయి)



నియోజకవర్గంలో 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని 9 ఏండ్లలో చేయించి చూపించిన ఘనత శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కూమార్‌దేనని, ప్రజల కోసం 18 గంటలపాటు కష్టపడి పని చేస్తున్న నాయకుడు కిషోర్‌కూమారేనని, దీని ఫలితమే నియోజకవర్గంలో నలువైపులా అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఈ సారి ఎన్నికల్లో కిషోర్‌కూ హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రజలను కోరారు. ప్రతి గ్రామాలలో ఘర్షణలు, కోట్లాలు పెట్టడమే హస్తం పార్టీ నేతల సిద్దాంతమని, హత్యలతో అట్టుడికిన తుంగతుర్తి గత 9 సంవత్సరాలుగా ప్రశాంతమైన వాతవరణంలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ గుజ్జ దీపికా యుగేంధర్‌రావు, ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, కాసోజు శంకరమ్మ, నంద్యాల దయాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొమ్మినేని స్రవంతి సతీష్, సీతయ్య, ఎంపిపి కవిత, నియోజకవర్గంలోని జడ్పీటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్, ఎంపిటిసిలు, గులాబి కార్యకర్తలు పాల్గోన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి..!



(మొదటిపేజీ తరువాయి)

దక్కేందుకు మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కాగా మంత్రికి స్థానిక గిరిజన, ఇతర ప్రజాప్రతినిధులు మంత్రికి ఘనస్వాగతం పలికి సన్మానం చేశారు. అంతకు ముందు మంత్రి కల్లేపల్లి బంగారు మైసమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, డీసీఎం ఎస్ వైస్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీలు ధీరావత్ నందినిరవితేజ, బాలాజి నాయక్, ఏఎంసీ ఛైర్మన్ సంపత్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ వీరకోటి రెడ్డి, జెడ్పీటీసీ ఆంగోతు లలిత హతీరాం, మాజీ ఏఎంసీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్ తదితరులున్నారు..

# బిజేపి, కాంగ్రెస్ నాయకుల అరెస్టు




**తిరుమలగిరి సెప్టెంబర్ 29 మనం న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఆశీర్వదా సభకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హజరవుతన్న సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కాంగ్రెస్, బాజాపాకు చెందిన నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అధుపులోకి తీసుకున్నవారిలో బాజాపా వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హన్మంతు యాదవ్, హస్తంపార్టీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎంపిటిసి జమ్మిలాల్, తదితరులు ఉన్నారు.

## నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన కోసం 16వ రోజు కొనసాగిన దీక్షలు

- ప్రాజెక్టుల నీటిని కొల్లగొట్టడానికి చందూరు రెవిన్యూ డివిజన్
- చౌటుప్పల్ జిల్లా ఏర్పాటు కోసమే దేవరకొండకు అడ్డు పుల్ల



**నాంపల్లి :** దేవరకొండ రెవెన్యూ డివిజన్ లో ప్రస్తుతం 11 మండలాలు ఉండగా అతిపెద్ద మండలాలుగా ఉన్న నాంపల్లి, చింతపల్లి, గుర్రంపోడు, డిండి మండలాలను విభజించి మరో నాలుగు మండలాలు ఏర్పాటు చేస్తే 15 మండలాలతో దేవరకొండ అతిపెద్ద జిల్లాగా అవతరించడమే కాకుండా, పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి, డిండి రెవిన్యూ డివిజనల్ గా ఏర్పాటు చేసే అవకాశం ఉందని అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు, నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు అభిప్రాయపడ్డారు. నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన కోసం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగుతున్న నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరుకుని విజయవంతంగా కొనసాగుతున్నాయి. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నిర్మిస్తున్న కిష్టరాయినిపల్లి ( లక్ష్మణాపురం ) నాంపల్లి, చర్లగూడెం ( శివన్న గూడెం ) మర్రిగూడెం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే ప్రాజెక్టుల నీటిని గండి కొట్టి చౌటుప్పల్ తరలించడానికి, చౌటుప్పల్ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసుకొని చందూరు రెవిన్యూ డివిజన్ ను అందులో విలీనం చేసుకోవడానికి పకడ్బందీ ప్రణాళిక రచించుకొని నాంపల్లి, మర్రిగూడెం మండలాలను నూతనంగా ఏర్పాటయ్యే చందూరులో కలపడానికి పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుందని నిరాహార దీక్షలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. 1982లో ఉమ్మడి తాలూకా కేంద్రమైన దేవరకొండ నుండి విభజింపబడిన నాంపల్లి తాలూకా తెలుగుదేశం పార్టీ హయాంలో మండల వ్యవస్థ రావడంతో నాంపల్లి, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు మండలాలుగా విడిపోయాయని వారన్నారు. ఉమ్మడి నల్లగొండ తాలూకా నుండి 1982లో చందూరు, నకిరేకల్ తాలూకాలు ఏర్పడ్డాయని, చందూరు తాలూకా పరిధిలో చందూరు తో పాటు మునుగోడు, సంస్థాన్ నారాయణపురం మండలాలు ఉండగా, చౌటుప్పల్ నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పడడంతో సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ లో కలిసిపోయిందని , సంస్థాన్ నారాయణపురం మండలాన్ని చందూరు రెవెన్యూ డివిజన్లో కలుపుకుంటే ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేదని ఎలాంటి సంబంధం లేని చందూరు రెవిన్యూ డివిజన్లో పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లిని ఎలా కలుపుతారని వారు ప్రశ్నించారు. పూర్వపు తాలూకా నాంపల్లి పరిధిలో 60 కి పైగా గిరిజన తండాలు ఉన్నాయని వారి సంస్కృతి సాంప్రదాయాలు తో ముడిపడి ఉన్నాయని, బంధుత్వాలు, విద్య, వైద్యం, వ్యాపారం, రోడ్డు రవాణా పరంగా అత్యధిక జనం భౌగోళికంగా, సాంప్రదాయ బద్ధంగా దేవరకొండ తో ముడిపడి ఉన్నందున దేవరకొండను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుకోవడంలో ఎలాంటి తప్పు లేదని దీక్షలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఏదో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ నాయకులు, చందూరు ప్రజా ప్రతినిధులు కోరగా చందూరును రెవిన్యూ డివిజన్ చేస్తామని వారికి మాత్రమే హామీ ఇచ్చారని, నాంపల్లి ప్రజలకు ఎలాంటి సంబంధం లేకుండానే, ప్రజాభిప్రాయం సేకరించకుండానే చందూరులో కల్పాలనుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పూర్వపు తాలూకా పరిధిలోని మండలాలతో నాంపల్లి ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని , లేదంటే దేవరకొండ రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని, చందూరు లో ఇట్లాంటి పరిస్థితుల్లో కల్పవద్దని నిరాహార దీక్షలో కూర్చున్న అఖిలపక్షాల నాయకులు, ప్రజా సంఘాలు, రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం అధ్యక్షుడు గాలెంక గురుపాదం, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు బుషిపాక శాంతి కుమార్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మ, మైనార్టీ నాయకురాలు ఎస్ కె ఖాజాభి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక వేలాద్రి, యం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బషిపాక నరసింహ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరు పక్క వెంకటయ్య, దీవెన ఫౌండేషన్ చైర్మన్ బి వెంకటయ్య, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు పూదరి పురుషోత్తం, జి వెంకటయ్య, పూర్వాటి నాగరాజు, డోల్ దెబ్బ మండల అధ్యక్షుడు పన్నాల మల్లయ్య యాదవ్, అమరవీరుల ఆశయాల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ప్రాజక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్



**చిట్యాల, సెప్టెంబర్ 29(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు జిల్లా, మండల స్కూల్ కాంప్లెక్స్ మరియు పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, మేస్సెంజర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, కేజీబీవి మరియు యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పీఈటి, ఎఎస్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్లు, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్, వంటమనుషులు, వాచ్మెన్లు, అటెండర్లు మరియు డిపిఓ స్థాయిలో ఎపిఓ, సిస్టమ్ ఎనలిస్ట్, డిఎలిమి, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్స్ మరియు మోడల్ స్కూల్ హాస్టల్ లలో పనిచేస్తున్న కేర్ టేకర్, ఎఎన్ఎం, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, వాచుమెన్లుగా పనిచేస్తున్నారు. ఇతరరాష్ట్ర సమగ్ర శిక్షా ప్రాజక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మినిమమ్ టైమ్ స్కేల్ను అమలు చేస్తున్నారని జిల్లా జాక్ నాయకులు తిరందాస్ సంతోష్ కుమార్ అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా కెజిబివి, యుఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేలును అమలు చేసి ,రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కెజిబివి ఉద్యోగులతో సమానంగా సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి.. విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో వేయిటేజ్ కల్పించాలి. మరణించిన, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. పార్టైమ్ ఇన్స్ట్రక్టర్ (ఆర్ట్, క్రాఫ్ట్, పిఈటి)లకు 12 నెలలు వేతనాలు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకులు బోయ శ్రీనివాసులు, %ఒజ౯ా% జిల్లా ఉపాధ్యక్షులు గుడిపాటి జాన్ ,వరలక్ష్మి, యాదమ్మ పాల్గొన్నారు.

## మండలం ఎంపీపీ సర్పంచ్ లను సన్మానించిన శ్రీ వేంకటేశ్వర భజన బృందం



**త్రిపురారం, సెప్టెంబర్ 29 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర భజన బృందం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆదేశానుసారం మూడు రోజులపాటు భజనలు నిర్వహించి నాలుగవ రోజు ఆలయ పూజారి నరేంద్ర చార్యులు ఆధ్వర్యంలో కుంకుమభిషేకంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి ను మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది ఈ భజన బృందం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీశైలం యాదగిరిగుట్ట లాంటి ఎన్నో పుణ్యక్షేత్రాలలో భజనలు నిర్వహించడం జరిగిందని అనునిత్యం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో భజనలు చేయడం జరుగుతుందని భజన బృందం గురువు రామ్మూర్తి తెలిపారు.

## రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నల్లగొండ :**రాందాస్ తండ కు చెందిన వైద్య శ్రీను మరియు రవి సాయి సంజీవిని హాస్పిటల్ లో చికిస్త పొందుతున్న వీరిద్దరికీ 200000 రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అంద చేసిన మాజీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ కార్య క్రమం లో పాల్గొన్న నాంపల్లి మండల నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి గట్టుపల్లీ నర్సిరెడ్డి కత్తి రవీందర్ రెడ్డి సర్పంచ్ నిలా రవినయక్ . రవినయక్ గోపాల్ నాయక్ కృష్ణ నాయక్ జైపాల్ రమేష్ నాగ చిన్న అశోక్ నంద నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గాయపడ్డ చిన్నారికి ఆర్థిక సాయం అందించిన కూసుకుంట్ల



**నాంపల్లి :** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చిన్నారి చికిత్స నిమిత్తం 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాంపల్లి మండలం నామానాయక్ తండ కు చెందిన వడ్త్యా దీక్షిత పదిరోజుల క్రితం ఘట్ కేసర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రీవంగా గాయపడింది. పస్నూరు మాజీ సర్పంచ్ పోగుల వెంకట్ రెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. చిన్నారికి మెరుగైన చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు ఈ రోజు 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నామానాయక్ తండ సర్పంచ్ రామావత్ సుగుణ బాబురావు, గ్రామ శాఖ అద్యక్షులు వడ్త్యా జగన్, మండల యస్టీ సెల్ నాయకులు వడ్త్యా నరేష్, ఇంకా దేపావత్ రవి ,వార్డు మెజ్ంబర్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా మారిన సీఎం సహాయనిధి ఫండ్: ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి...



**నాంపల్లి :** మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో మూడు లక్షల ఎల్ఓసి...మూడు లక్షల ఎల్ఓసి ని లబ్ధిదారులకు అందజేసిన ఎంపీపీ ఈరోజు నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన పసుపుల చిలకయ్యకు సీఎం సహాయనిధి నుండి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో మంజూరైన మూడు లక్షల ఎల్ఓసి లెటర్ ను నాంపల్లి మండలం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి గారి చేతుల మీదుగా లబ్ధిదారుని కుటుంబ సభ్యుడైన పసుపుల శ్రీను కి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దీనికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారికి, నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి గారికి, పెద్దాపురం గ్రామ సర్పంచ్ జిల్లెల్ల యాదమ్మ సైదులు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జెల్లల సైదులు ,కడారి శీను పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు 50% కేటాయించాలి – డా కందుల మధు,ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్



**కోదాడ,సెప్టెంబర్ 29 మనం న్యూస్:** గద్దరన్న యాదిలో ఉద్యమకారుల సమ్మేళనం సభకు సంబంధించిన అంశాలపై కోదాడ మీడియా మిత్రులతో పబ్లిక్ క్లబ్ ఆల్టోరియంలో మీట్ – ది – ప్రెస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ జేఏసీ ప్రెసిడెంట్ కందుల మధు,టిఎస్ యు ఓయూ ప్రెసిడెంట్ ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్ లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో విద్యార్థుల పోరాటం మరియు తెలంగాణ కోసం అమరులైన అమరవీరులను స్మరిస్తూ గద్దరన్న ప్రజా పోరాటలను మరియు తెలంగాణ కోసం పోరుబాట పట్టికాలికి గజ్జె కట్టి ఊరూరా తిరిగి తెలంగాణ ప్రజలను చైతన్యం చేసిన విధానాన్ని గుర్తుచేసుకోవడం జరిగింది. మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 50% రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ కోసం త్యాగాలు చేసి లాఠి చార్జ్ లకు మరియు టియర్ గ్యాసులకు రబ్బరు బుల్లెట్లకు ఎదురెల్లి జై తెలంగాణ అని నినదించిజైలు జీవితం గడిపి సర్వం కోల్పోయిన తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం అండగా నిలవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ముమ్ముందు ఇంకా పోరాటం చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునగాల మండల కో ఆర్డినేటర్ పోలంపల్లి బాబు,అనంతగిరి మండల కో ఆర్డినేటర్ రేపాకుల నరేష్ మరియు చిలుకూరు మండల కో ఆర్డినేటర్ సురేష్,పొలంపల్లి సైదులు,బాలేబోయిన ఉపేందర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ లో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కి ఘన స్వాగతం



**నకిరేకల్, సెప్టెంబర్ 29,(మనం న్యూస్):** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నిన్న న్యూఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకొని,హైదరాబాద్ వచ్చిన సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో నకిరేకల్ నియోజకవర్గంలోని కాంగ్రెసు పార్టీ నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలకడం జరిగింది.

## మంత్రి సత్యవతి రాథోడ్ని మర్యాద పూర్వకంగా కలిసిన స్థానిక ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** ఈ కార్యక్రమంలో చింతపల్లి బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, బిఆర్ఎస్ నాయకులు, పులిరాజు గౌడ్, ప్రసాద్, నిరంజన్, గడ్డం శేఖర్ గౌడ్,చందర్ నాయక్,సిమర్ల శ్రీను యాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మండలం మహిళా అదృశ్యం కేసు నమోదు



**త్రిపురారం, సెప్టెంబర్ 29 మనం న్యూస్:** మహిళ అదృశ్యమైన సంఘటన త్రిపురారం మండలం లోక్యతండా గ్రామంలో చోటుచేసుకుంది రామావత్ జ్యోతి వయసు 35 సంవత్సరాలు ఈనెల 21వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన ఇంటి నుండి మిర్యాలగూడ వెల్లిందని ఆమె బావ దానావత్ శంకర్ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం తన భార్య చెల్లి అయిన రామావత్ జ్యోతి గ్రామం గద్దగుండు తండా అన్నారం మండలం మిర్యాలగూడ గత మూడు నెలల క్రితం లోక్యతండ గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటూ కూలి పనులు చేసుకుంటూ ఉన్నదని ఒంటరి మహిళ కావడంతో అప్పుడప్పుడు తమ ఇంటికి వస్తుందని అందులో భాగంగానే లౌక్యతండ తాను ఇంటి వద్ద ఉంటుందని ఈనెల 21వ తేదీ తలనొప్పి కారణంగా మిర్యాలగూడ ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఈరోజు వరకు రాలేదు అని బంధువులకు స్నేహితులకు ఫోన్ చేసిన ఎలాంటి సమాచారం అందలేదని రామా జ్యోతి తప్పిపోయిన విషయంలో సింగం విజయ్ తండ్రి ఈశ్వరయ్య వృత్తి ఆటో డ్రైవర్ గ్రామం అన్నారం మండలం మిర్యాలగూడ గారిపై అనుమానం ఉన్నదని సింగం విజయ్ కి ఫోన్ చేయగా అతని ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుందని తగు విచారణ జరిపి రామావత్ జ్యోతి ఆచూకీ తెలపవలసిందిగా కోరనైనది వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నాము.

## గృహలక్ష్మి పథకం అధికార పార్టీ నేతల అనుకూల వ్యక్తులకే నా

### – బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు గండూరి నరసింహ



**చండూరు, సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ):** చండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ నుండి పేదలకు ఇండ్లు మంజూరు చేసిన ప్రక్రియ లో కేవలం అధికార పార్టీ నేతలు తమకు అనుకూలంగా ఉన్న వారికే ఇండ్లు ఇప్పించుకున్నారు,,నిజమైన నిరుపేదలకు, అర్హులకు అన్యాయం జరిగింది,, అని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చండూరు పట్టణ అధ్యక్షులు గండూరి నర్సింహా గారు ఆరోపించారు.ప్రజల పన్నుల సొమ్మును అధికార పార్టీ నాయకులు తమ పార్టీ సొమ్ముగా ప్రవర్తించకుండా అర్హులకోసం ఖర్చు చేయాలని ప్రభుత్వానికి హితువ పలికారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజక వర్గ ఉపాధ్యక్షులు ఎండీ.రఫీ గారు, సెల్ పట్టణ అధ్యక్షులు ఇరిగి శంకర్ గారు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుంటి మధు గారు, పట్టణ అధ్యక్షులు .సైదులు గారు పాల్గొనడం జరిగింది..

# అమ్మకు నిజమైన రూపం చింతకాయల రేఖ

- అమ్మ ఫౌండేషన్ పేరుతో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు
- 7000 మంది చేత రక్తదానం చేయించిన ఘనత ఆమెది
- ఇప్పటికీ మూడు జాతీయ, ఒక రాష్ట్ర స్థాయి అవార్డు లు ఆమె సొంతం
- పలువురు ప్రశాంశాలు పొందుతున్న రేఖ



**నల్గొండ, సెప్టెంబర్ 28( మనం న్యూస్ ) :** అమ్మ అనే పదానికి నిలువెత్తు రూపం చింతకాయల రేఖ అని చెప్పవచ్చు. అమ్మ ఫౌండేషన్ పేరుతో ఒక సంస్థను నల్గొండ పట్టణంలో స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తుంది. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందు ఉండే రేఖ ఆదర్శంగా నిలుస్తుంది. చింతకాయల రేఖ ది మిర్యాలగూడ. ఆమె చిన్నగా ఉన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారు.ఐదుగురు ఆడపిల్లలు అందులో రేఖ ది రెండవ నెంబర్. తల్లిదండ్రులు చనిపోయిన వారు ఎవరు ఇబ్బంది పడవద్దు అని, ముసలి వారు ఎలాంటి ఇబ్బందుల గురి కా వద్దని అమ్మ ఫౌండేషన్ అనే సంస్థను 2018 లో స్థాపించింది ఆమె.

**ఇప్పటికీ 7000 మంది చేత రక్తదానాలు చేయించన ఘనత**

చింతకాయల రేఖ గత ఆరు సంవత్సరాల నుంచి నల్లగొండ జిల్లాలో రక్తదానాలు7000 మంది చేత చేయించింది.150 పైగా అన్నదాన కార్యక్రమాలు వివిధ సందర్భాల్లో చేయించింది.ఎక్కడైనా ఫంక్షన్స్ లో మిగిలిన అన్నం కూడా కార్యక్రమాలు ఆపద ఉన్నవారికి తన వంతు సహాయం చేస్తున్న చేస్తున్నాను. ఇప్పటివరకు అనేక సందర్భాల్లో 50 వరకు అన్నదాన కార్యక్రమాలు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నల్గొండ పట్టణానికి చెందిన శివ శరీరం కాలిపోయిన సందర్భంలో ఆరు లక్షల రూపాయలు ఫౌండేషన్ తరపున ఇచ్చి ఆదుకున్నది. నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన చిన్నారికి గుండె సంబంధిత వ్యాధి వస్తే 600000 ఫౌండేషన్ తరపున ఇచ్చి ఆదుకుంది. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన అఖిల కుటుంబాన్ని ఆదుకున్నది.మన తెలంగాణలో ఆంధ్ర ఎవరికి బ్లడ్ అవసరం ఉన్న ఆమె విషయం తెలుసుకొని తన ఫ్రెండ్స్ ద్వారా ఆమె అక్కడికి వెళ్లి బ్లడ్ డొనేషన్ చేస్తూ అందరు ప్రాణాలు కాపాడుతున్నారు.

**బ్రతికినంత కాలం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటాను:రేఖ**





రేఖ ఫౌండర్ మాట్లాడుతూ ఎంతోమందికి ఆపద బ్లడ్ దొరకక ఇబ్బంది పడుతున్న ప్రతి రెండు నిమిషాలకు ఒక మనిషి చనిపోతున్నారు. ఉద్దేశించి బ్లడ్ డొనేషన్ స్టార్ట్ చేయడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారు మన నల్లగొండ జిల్లాలో మీ వంతు సహాయం బ్లడ్ డొనేట్ చేస్తారని కోరుకుంటున్నా. ఒక మహిళగా తాను ఎన్నో కార్యక్రమాలు చేస్తుంది.. అక్టోబర్ 1 తేదీ జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా. దేవి హాస్పిటల్ నందు రక్తదాన శిఖరం ఏర్పాటు చేయడం జరిగింది రక్త దాతలు పెద్ద సంఖ్యలో రావాలని కోరుకుంటున్నారు.

## మేకల వెంకట్ ఆర్థిక సాయం



**త్రిపురారం, సెప్టెంబర్ 29 మనం న్యూస్:** త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో బైరబోయిన వెంకటప్పయ్య మరణించిన విషయం తెలిసిన వెంటనే స్పందించిన మేకల వెంకట్ శ్యాంసుందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## త్రిపురారం మండలం రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు గా నియమితులైన అనుముల శ్రీనివాస్ రెడ్డి



**త్రిపురారం, సెప్టెంబర్ 29 మనం న్యూస్:** నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు నోముల భగత్ శుక్రవారం అనుముల శ్రీనివాస్ రెడ్డి కి రైతు బంధు జిల్లా కమిటీ సభ్యులు గా నియామక పత్రం అందించిన అనంతరం శాలువతో సన్మానించారు. అనంతరం తమ నియామకానికి సహకరించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు నోముల భగత్ కి ,నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి కి రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి కు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# గణేష్ శోభయాత్రలో పాల్గొన్న పచ్చిమట్ల



**వలిగొండ, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** పట్టణ కేంద్రంలో వై ఎస్ సి ఎ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం గణనాథుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రకు కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పాల్గొని ఏకదంతా గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివరాజ్ గౌడ్ కు కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జాలవలి భాష, పల్సం రాజు గౌడ్, పబ్బు స్వామి, పల్సం భాను ప్రకాష్, పబ్బు వెంకటరమణ, సాయిని యాదగిరి, పబ్బు శేట్టయ్య, వెంకన్న, రచ్చ గణేష్, కొండూరి అజయ్ కుమార్, సాయి, గంగాపురం బుచ్చిబాబు, బత్తిని సైదులు గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖామంత్రి హరీష్ రావు



**నకిరేకల్, సెప్టెంబర్ 29,(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గంలో రూ. 101 కోట్లతో నిర్మించనున్న అయిటిపాముల లిఫ్ట్ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి.అనంతరం రూ. 5.70 కోట్లతో నిర్మించనున్న డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, తదనంతరం ఎస్టిఓ కార్యాలయ భవనం, లైబ్రరీ బిల్డింగ్ ప్రారంభించారు.అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ...బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ%లో కళ్యాణలక్ష్మి,రైతుబంధు,ర్కెతుబీమ,కేసిఆర్ కిట్ వంటి పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేసినం.ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలలను ప్రారంభించి,దేశంలోనే అత్యధిక డాక్టర్లను చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ యిచ్చే ప్రభుత్వం మనది,కాని రైతులకు మూడు గంటల కరెంట్ చాలు అంటున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో మూడు చెరువుల నీళ్లు తాగిద్దాం.కాంగ్రెస్ కి ఓటేస్తే కరెంట్ తిప్పలు తప్పవు.24 గంటలు కరెంట్ కావాలా,మూడు గంటల కరెంట్ కావాలా మీరే తేలుచుకొండి.ఈసారి కూడా కేసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం.చిరుమర్తి లింగయ్య ను బారి మెజార్టీతో గెలిపించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ ఛైర్మన్లు బండా నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, షీప్ %డ% గోట్ కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

# సెక్యులర్ విలువల కోసం రాజ్యాంగ రక్షణ కోసం సదస్సు



**భువనగిరి, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** దేశంలో పెరిగిపోతున్న మత అసహనంతో పాటు రాజ్యాంగ లక్ష్యాలను, నీరుగారుస్తూ ప్రజల హక్కులను స్వేచ్ఛను కాలరాస్తున్న ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం, సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం రచయితలు ప్రజాస్వామికవాదుల నేతృత్వంలో, నల్లగొండలో అక్టోబర్ 1 2023న ఆదివారం రోజున ఎస్ డి ఆర్ ఫంక్షన్ హాల్ లో సదస్సు నిర్వహిస్తుంది. లౌకికవాదాన్ని రక్షించుకుందామని, రాజ్యాంగాన్ని బేఖాతరు చేస్తూ మనస్మృతిని రాజ్యాంగంగా ప్రకటింపజేసే మనువాద విధానాలకు, వ్యతిరేకంగా నల్లగొండలో జరుపుతున్న సదస్సు కరపత్రాలను శుక్రవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, సదస్సు యొక్క కరపత్రాన్నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బట్టు రామచంద్రయ్య, వైఎస్ఆర్.టిపి జిల్లా అధ్యక్షులు ఎండి.అతహర్ ప్రజా సైన్స్ వేదిక నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి, కోడారి వెంకటేష్, సామ మల్లారెడ్డి, భైరపాక సిరీల్, శేక్.హమీద్ పాశ తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సు కు కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, ప్రజా స్వామిక వాదులు, లౌకిక వాదులు, ప్రజా సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులుగా జంగ శ్రీను, దబ్బేటి శైలజ నియామకం





**మనం మోత్కూర్ :** రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులుగా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన జంగ శ్రీను, దబ్బేటి శైలజను,నియమించినందుకు.తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గారికి జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు

## యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ గౌడ్ మహా అన్నదానం



**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని జామచెట్ల బావిలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం భువనగిరి కి చెందిన నిర్మల హాస్పిటల్ ప్రొప్రైటర్ బీసు శ్రీకాంత్ గౌడ్, భవాని దంపతుల ఆర్థిక సహకారంతో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్ డబ్బేటి విజయ రమేష్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు వినాయకునికి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు బీసు రాంబాబు ,నరేష్,సురేష్, బట్టు నరేష్ ,బీసు సాయికుమార్,సాగర్,రంజిత్, బీసు నరసింహా గౌడ్ నిర్మల ,దబ్బేటి సందీప్ ,మురళి,గనగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య అంత్యక్రియలో పాల్గొన్న పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



**వలిగొండ, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మరణించిన మర్రి రోశయ్య అంతక్రియల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, భువనగిరి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా మరణించిన రోషయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తన వంతు సహాయం కింద పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది జినుకల అవిలయ్య ఆత్మహత్య



**మనం మోత్కూర్ :** కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది జినుకల అవిలయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన జినుకల అయిలయ్యకు తనకు ఉన్న రెండు ఎకరాల భూమితో పాటు మరో ఆరు ఎకరాలు సాగు చేయడం తో పంట పెట్టుబడి కోసం కూడా అప్పు కావడంతో అప్పులవాళ్లు వచ్చి అడుగుతుండటంతో కొన్ని రోజులుగా కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం తండ్రీ కొడుకుల మధ్య గొడవ జరగడంతో మనస్థాపం చెందిన అయిలయ్య వ్యవసాయ బావి వద్దకు వెళ్ళి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి అతన్ని చికిత్స కోసం మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా పరిస్థితి విషమంగాఉండటంతో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అయిలయ్య (52) మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మృతుని భార్య పద్మ ఇచ్చినఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# మోత్కూరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి: బుర్ర శ్రీనివాస్ గౌడ్

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** మోత్కూరు మండలంలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్.) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడు ఈ మేరకు మోత్కూరులో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆత్మకూరు (ఎం) తహశీల్దార్ కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మండలాలు రెవిన్యు డివిజన్ లను ఏర్పాటు చేస్తుందని భౌగోళికంగా అన్ని రకాలుగా(విధాలుగా) ప్రజలకు అర్హతలు ఉన్నా మోత్కూరు ను రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అనుకూలమన్నారు. మూడు దశాబ్దాల క్రితం తాలూకా కేంద్రం కొనసాగిన మోత్కూరు అభివృద్ధి లో ఆమడ దూరంలో ఉందన్నారు. నాడు రామన్నపేట, నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు పేరు గొప్ప- ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ (ప్రసుత యాదాద్రి భువనగిరి )జిల్లాలో అంత్యంత వెనుకబడిన మోత్కూరును రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. ఇక్కడ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లతే మోత్కూరు తో పాటు ఆత్మకూరు (ఎం) గుండాల, అడ్డగూడూరు, మోటకొండూరు, నూతనంగా ఏర్పాటైన అమ్మనబోలు ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని తెలిపారు. దీంతో పాటు నియోజకవర్గం ఏర్పాటయ్యే మార్గం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ఎస్.జిల్లా నాయకులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు కోరె కుమార్, మస్తాల హుస్సేన్ ముదిరాజ్ , లోడే మల్లేష్, తవిటి వెంకటేశ్వర్లు, సారగండ్ల వెంకన్న, ఎలిమినేటి పవన్, లోడే శ్రీను, కోరే లింగస్వామి పాల్గొన్నారు.



# 2 కోట్ల 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయేరోడ్డు పనులను శంకుస్థాపన



**త్రిపురారం,సెప్టెంబర్ 29 మనం న్యూస్:** మన ఊరు – మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మండలం దుగ్గేపల్లి గ్రామం నుండి గుంటిపల్లి గ్రామం వరకు వయ అన్నారం రూ. 2 కోట్ల 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే రోడ్డు పనులను శంకుస్థాపన చేసినలి లినాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నిడమానూర్ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బహునూతల నరేందర్, మాజీ ఎంపీపీ రాంచంద్రయ్య, జిల్లా %=బూ% డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకట చారి,మార్కెట్ డైరెక్టర్ తిక్కబోయిన నాగరాజు ఎంపీటీసీ రమాదేవి –నరేందర్,స్థానిక సర్పంచ్ చిలుక స్వప్న –జానారెడ్డి,త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, సలహాదారుడు సూదిని వెంకట్ రెడ్డి,మండల మహిళా ప్రధాన కార్యదర్శి గగ్గినపల్లి వనజా, గ్రామ పార్టీ అధ్యక్షుడు దోరెపల్లి రాములు, మండల యూత్ నాయకులు దోరెపల్లి కొండల్,ఎర్రమళ్ళ శివ,చిలక మట్టారెడ్డి, అర్వణబోయిన రవి, గ్రామ %బాజ% సెల్ అధ్యక్షుడు దోమల మట్టయ్య, మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, దోమల వెంకటయ్య, మల్లేష్ గౌడ్, యాదయ్య, పాల్గొన్నారు.

## సాగర్ సందర్శించిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 29 మనం న్యూస్ :** నాగార్జునసాగర్ ను శుక్రవారం నాడు పాట్నా హైకోర్టు న్యాయమూర్తి రాజీవ్ రంజన్ ప్రసాద్ సతీసమేతంగా సందర్శించారు. నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు మిర్యాలగూడ ఆర్డీవో బి. చెన్నయ్య పుష్పగుచ్ఛ%శీ% ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యాము సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ. నాగార్జునసాగర్, బుద్ధవనం విశేషాలను వివరించారు వీరితో పాటు పెద్ద ఊర తాసిల్దార్ సరోజ పావని, ప్రోటోకాల్ డిప్యూటీ తాసిల్దార్ శరత్చంద్ర, నిడమనూరు కోర్టు నాజీర్ అంజయ్య, స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ ,సిబ్బంది కాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో ఎంజెఎఫ్ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో నతూన ఎంజెఎఫ్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఎంజెఎఫ్ జిల్లా నాయకులు పడిశాల రఘు నూతనకమిటీని ప్రకటించారు. ఎంజెఎఫ్ నియోజక వర్గ అధ్యక్షుడిగా బయ్యారపు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి రాకే ష్కుమార్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి మధు, కోశాధికారిగా రుద్రపంగు శ్యామ్, కార్యదర్శి అరిగెల సైదులు, సహాయకార్యదర్శిగా నందిపాటి సైదులు, గౌరవ అధ్యక్షులుగా నందిగామ నాగేంద్ర, గౌరవ సలహదారులుగా ఏలేటి ఆంజనేయులు లను ఎన్నుకోవడం జరిగింది.

# ప్లాస్టిక్ నిషేదమే లక్ష్యం..!

## – మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (మనం న్యూస్) :** ప్లాస్టిక్ నిషేదం, మహిళ సంఘాలకు ఆర్థిక భద్రత కల్పన లక్ష్యంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్, 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు, ఉదయ్ భాస్కర్ గౌడ్, అమృతం దుర్గ సత్యం తో కలిసి స్టీల్ బ్యాంక్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. భర్తన్(స్టీల్) బ్యాంక్ ల్లో అన్ని రకాల ఫంక్షన్లకు ప్లేట్లను, గ్లాస్ లను కిరాయికిస్తారన్నారు. ఒక్కో స్టీల్ యూనిట్ ను 1.52 లక్షలతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్టీల్ బ్యాంక్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ ఎం పూర్ణచందర్,





మెప్మా డీఎంసీ శివాజీ , టిఎంసి బక్కయ్య, కౌన్సిలర్లు టి. జోహార్ బాబు, సీఈవోలు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, టీ ఎల్ ఎఫ్ వో ప్రతినిధులు తదితరులున్నారు.

## బీఆర్ఎస్ లో చేరికలు..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంకు చెందిన కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. కాగా వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కోట్ల రూపాయలతో వేములపల్లి మండలాన్ని డెవలప్ మెంట్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేత నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఇరుగు వెంకటయ్య, మాలి ధర్మపాల్



రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అమిరెడ్డి శేఖర్ రెడ్డి, నాగవెల్లి శంకర్, జడ మట్టయ్య, పుట్టల సైదులు, వల్లపుదాసు కిరణ్, గిరి తదితరులున్నారు.

# వేముల వీరేశం కు శంషాబాద్ ఎయిర్ ఫోర్ట్ లో ఘన స్వాగతం

**చిట్యాల, సెప్టెంబర్ 29 (మనం న్యూస్ ):** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోని తిరిగి హైదరాబాద్ వచ్చిన నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు వేముల వీరేశం కి శంషాబాద్ ఎయిర్ ఫోర్ట్ లో ఆయన అభిమానులు ఘనస్వాగతం పలికారు. చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామం నుండి వేముల వీరేశం కు స్వాగతం పలకడానికి తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పామనగుళ్ల అంజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల



సైదులు, గోపగోని వెంకన్న, ఏరుకొండ నరసింహ, పామునుగుళ్ళ బుచ్చి రాములు, తన్నీరు శ్రవణ్, పసిలోటి బిక్షం, పాలకూరి అంజయ్య, బత్తుల జనార్దన్ గౌడ్, వీరమల్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల లో మంత్రి హరీష్ రావు కి ఘన స్వాగతం



**చిట్యాల, సెప్టెంబర్ 29 (మనం న్యూస్ ):** చిట్యాల మండలం మీదుగా రామన్నపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వెళ్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావుకి ఘన స్వాగతం పలికిన చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి , కౌన్సిలర్లు, చిట్యాల టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, ఆప్షన్ నెంబర్లు వివిధ హెూదాలో ఉన్న చైర్మన్లు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కల్లపల్లిలో లడ్డు పాట రూ.195’116/-



**చింతపల్లి సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని తక్కల్లపల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు లడ్డు వేలం పాట రూపాయలు1.95.116.00. లకు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు మేడపు అంజయ్య రేణుక వేలం పాటలో గురువారం రాత్రి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్ ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం ఉప సర్పంచ్ మేతరి శోభారాణి ఏసు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

